ఉష్ణోగ్రత ఆదివారం గరిష్ఠం : 27.0 కనిష్ఠం : 17.0
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీ సత్యసాయి
జిల్లా వార్తలు
సోమవారం 8 డిసెంబరు 2025



## వెల్‌కమ్ దీపిక

నేడు మడకశిరకు భారత అంధుల క్రికెట్‌జట్టు కెప్టెన్ దీపిక

స్వాగతానికి భారీ ఏర్పాట్లు





మడకశిర టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అంధుల టీ20 ప్రపంచ కప్ విజేత భారత మహిళా జట్టు సారథి దీపిక సోమవారం మడకశిరకు రానుంది. అమరాపురం మండలం తంబాల హట్టి గ్రామానికి చెందిన దీపిక ప్రపంచకప్ విజయం తర్వాత తొలిసారి మడకశిరకు వస్తోంది. దీంతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో పెద్దఎత్తున స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. మడకశిర జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే భారీ బహిరంగ సభాస్థలాన్ని పరిశీలించారు. విద్యార్థులు, యువతలో స్ఫూర్తి నింపే ఉద్దేశంతో కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.




# గిట్టుబాటు..!

● చియా, క్యారెట్, బీన్స్ సాగుతో ఎన్నో ప్రయోజనాలు ● పెట్టుబడులు తక్కువ.. ఆదాయం ఎక్కువ..

## కొత్త పంటలతో అన్నదాతకు లాభాలు

మొక్కజొన్న, వేరుశనగ పంటలు సాగుచేయడం, దిగుబడులు బాగా రావడం, కష్టాలు తీరుతాయనుకుంటే.. ఆఖర్లో గిట్టుబాటు ధరల్లేక అన్నదాత నష్టపోవడం పరిపాటిగా మారింది. ఏటా ఇదే తంతు. కొందరు రైతులు ఈ నష్టాల పంటలు వద్దనుకున్నారు. కొత్త పంటలు పెట్టారు. చియా, క్యారెట్, బీన్స్ సాగులో తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు ఆర్జిస్తున్నారు. గిట్టుబాట పట్టారు.

7

ఓబుళదేవరచెరువు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతన్నలు ప్రత్యామ్నాయ పంటలవైపు ఆసక్తి చూపుతున్నారు. మొక్కజొన్న, వేరుశనగ పంటల దిగుబడి బాగా వచ్చినా. గిట్టుబాటు ధరల్లేక రైతులు నష్టాలబాట పడుతున్నారు. ఈ తరుణంలో ఓబుళదేవరచెరువు, అమడగూరు, నల్లమాడ మండలాల్లో వేలాది ఎకరాల్లో చియా, క్యారెట్, బీన్స్, పొద్దుతిరుగుడు పంటల సాగుకు మక్కువ చూపుతున్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో ఎక్కువగా పండించే మొక్కజొన్న, వేరుశనగ సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గుతూ వస్తోంది. ఇందుకు ప్రధాన కారణాలు గిట్టుబాటు ధర లేకపోవడం, పంటల సాగుకు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుండడం.

### తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభాలు

నల్లమాడ, అమడుగూరు, ఓబుళదేవరచెరువు మండలాల్లో రైతులు తక్కువ పెట్టుబడి అయ్యే చియా పంటపై ఆసక్తి చూపుతున్నారు. దున్నడం, కలుపుతీత, సేంద్రియ ఎరువులతో 90 రోజుల్లో పంట చేతికొస్తుంది. దిగుబడి కూడా ఎకరాకి 6 నుంచి 7 క్వింటాళ్ల వరకు వస్తుందని (మిగతా 7లో..)

### క్యారెట్ సాగుతో లాభపడ్డా



గతంలో వేరుశనగ, మొక్కజొన్న పండించేవాడిని. గిట్టుబాటు ధరల్లేక క్యారెట్ పెట్టా. రెండెకరాల్లో రూ.లక్ష పెట్టి పంట సాగుచేశా. పంటను రూ.3.20 లక్షలకు అమ్మేశా. దీంతో రూ.2లక్షలుపైగా లాభం వచ్చింది. ప్రస్తుతం మరో రెండెకరాల్లో పంట పెట్టా. కరువు కాలంలో క్యారెట్ పంట ఆదుకుంటోంది.

- రైతు లింగాల రవీంద్రారెడ్డి, వెంకటాపురం

## 9వరకు పది పరీక్ష ఫీజు గడువు

7

### రేపు జూడో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

ధర్మవరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జీబీఈ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 9వ తేదీన జిల్లాస్థాయి జూనియర్ జూడో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జూడో అసోషియేషన్ జిల్లా కార్యదర్శి భాస్కర్‌నాయుడు ఆదివారం ప్రకటనలో తెలిపారు. 9న ఉదయం 9గంటలకు సంబంధిత పత్రాలతో హాజరు కావాలన్నారు.

### ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు 64 మంది గైర్హాజరు

కొత్తచెరువు, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షకు 64 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈఓ కిష్టప్ప తెలిపారు. 2,696 మంది పరీక్ష రాయాల్సి ఉండగా.. 2,632 మంది హాజరయ్యారన్నారు. పరీక్ష ప్రాథమిక కీ www.bse.ap.gov.in అందుబాటులో ఉంటుందన్నారు. ఈనెల 15లోగా అభ్యంతరాలను సంబంధిత పాఠశాల లాగిన్‌లోని గ్రీవెన్స్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయవచ్చని డీఈఓ తెలిపారు.

### నేడు పరిష్కార వేదిక

పుట్టపర్తి టౌన్, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సౌకర్యాలే సమస్య..!



సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దీనజనోద్ధరణ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలు

## మెరుగైన కొత్త జిల్లా పాలన

● సదుపాయాల్లేక సతమతం
● ఇరుకు గదుల్లోనే కార్యాలయాలు
● ఇబ్బందులు పడుతున్న అధికారులు, జనం

పుట్టపర్తి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): కొత్త జిల్లాను ఆర్భాటంగా ప్రకటించిన గత వైసీపీ పాలకులు.. పాలన గురించి పట్టించుకోలేదు. పరాయి భవనాల్లో నెట్టుకొచ్చారు. జిల్లా కార్యాలయాలకు పక్కా భవనాలు కూడా పట్టించుకోలేదు. కనీస సౌకర్యాల్లేక అధికారులు, ఉద్యోగులు ఉండడానికి కూడా ఇష్టపడలేదు. అనంతపురం నుంచే చుట్టపుచూపుగా వచ్చి వెళ్తుండేవారు. దీంతో సేవలు అందక జనం ఇబ్బందులు పడుతుండేవారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సౌకర్యాలు, పాలన అధ్వానంగా ఉండేవి. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక పాలనలో మెరుగు కనిపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో కోలాహలం ఉంటోంది. సేవలు కూడా అందుతున్నాయి. సౌకర్యాలు మాత్రం మెరుగుపడలేదు. ఇరుకుగదుల్లోనే ఇబ్బందులు పడుతున్నారు.

### ఇరుకు గదుల్లో ఇబ్బందులు

పుట్టపర్తి పరమట ద్వారం సత్యసాయి సెంట్రల్ ట్రస్టు దీనజనోద్ధరణ భవన సముదాయం, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఎదురుగా సాత్యసాయి భవన సముదాయంలో అత్యధికంగా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. పుట్టపర్తి సమీపంలోని ఎనుమలపల్లి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కొత్తచెరువు, బుక్కపట్నం, మామిళ్లకుంట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యాలయాల్లోని ఫర్నీచర్ అధికారులకే చాలట్లేదు. మరుగుదొడ్లు కూడా లేవు. బుక్కపట్నంలోని పాత డైట్ కళాశాలలో జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆ భవనం శిథిలావస్థకు చేరుకుంది. కొత్తచెరువులో ఎంఈఓ కార్యాలయంలో

### నేటికీ వాటిలోనే..

వైసీపీ హయంలో 2022 ఏప్రిల్ 4న పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌తోపాటు 90శాతం జిల్లా కార్యాలయాలకు సత్యసాయి సెంట్రల్ ట్రస్టు భవనాలను సమకూర్చింది. మిగిలిన కొన్నిశాఖలు అక్కడక్కడ పాత ప్రభుత్వ భవనాలు, అద్దె ఆఫీసుల్లో కొనసాగిస్తున్నారు. కొత్త జిల్లా ఏర్పాటు రోజున కేటాయించిన భవనాల్లోనే నేటికీ పాలన నెట్టుకొస్తున్నారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు మినహా జిల్లా కార్యాలయాల్లో ఇరుకు గదుల్లో కనీస వసతులులేక చాలీచాలని వసతులతో అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

జిల్లా విద్యాశాఖ, బాలుర బీసీ వసతి భవనంలో కార్మిక, ఐసీడీఎస్ కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా దీనజనోద్ధరణ భవనసముదాయంలోని 15 ప్రభుత్వ కార్యాలయాల్లో వంద మందికిపైగా అధికారులు పనిచేస్తున్నారు. అక్కడ తాగేందుకు నీరు కూడా దొరకదు. జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యాలు సైతం అంతంతమాత్రమే. రాత్రి 8.30 దాటిందంటే పుట్టపర్తి నుంచి బస్సు సర్వీసులు కూడా ఉండవు. ఉదయందాకా పుట్టపర్తిలోనే గడపాల్సి వస్తోంది.


ఇరుకు గదిలో వ్యవసాయ శాఖ సిబ్బంది


షెడ్డులో నిర్వహిస్తున్న సమగ్రశిక్ష కార్యాలయం

## థ్యాంక్యూ సీఎం సార్

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు




పుట్టపర్తిరూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు లబ్ధి చేకూరుస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలపై ఆంధ్రప్రదేశ్ దివ్యాంగ పోరాట సమితి నేతలు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలోని గణేష్ కూడలిలో ఆదివారం సాయంత్రం సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్థానిక సంస్థల్లో అవకాశం, రూ.19 కోట్ల సబ్సిడీ రుణాలు, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇళ్ల కేటాయింపు, వినికిడిలోపం ఉన్నవారికి కళాశాల ఏర్పాటు, జిల్లాస్థాయిలో విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగ పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు పీఎండీ షరీఫ్, జిల్లా అధ్యక్షుడు ఎంకే రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు గోపాల్‌నాయక్, టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మహిళా నేత భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## తెగిన పీఏబీఆర్ కుడికాలువ

● నీట మునిగిన పంట పొలాలు
● కొట్టుకుపోయిన విద్యుత్ మోటార్లు
● మిడ్ పెన్నార్ డ్యాంకు నీటి మళ్లింపు

**యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి కేశవ్**


కాలువ గట్టు తెగి వృథాగా పోతున్న నీరు

తుంగభద్ర ఎగువ

### కాలువకు గండి

● నీటి మట్టం తగ్గించి యుద్ధప్రాతిపదికన పూడ్చివేత

7

## ఫోన్ మాట్లాడుతూ.. విద్యుత్ లైన్ తాకి..

● బీటెక్ విద్యార్థికి తీవ్రగాయాలు


గాయపడిన రాజవంశీకృష్ణ

7

## గొర్రెల మందపై దూసుకెళ్లిన జీపు

**40 జీవాల మృతి**

(వివరాలు 7వ పేజీలో...)

## నీటికుంటలో పడి అన్నదమ్ముల మృతి

అన్నను కాపాడేందుకు వెళ్లి తమ్ముడు.. కళ్యాణదుర్గంలో విషాదం (7లో..)


పాటలు పాడుతున్న రష్యా భక్తులు



## అలరించిన భక్తి గీతాలు

పుట్టపర్తి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): రష్యా భక్తులు భక్తి పాటలతో అలరించారు. ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో రష్యా భక్తుల సాంస్కృతిక కార్యక్రమాలు రెండోరోజు ఆదివారం కొనసాగించారు. మొదట ప్రతి భక్తుడు సత్యసాయి చిత్రపటాన్ని ముందు ఉంచుకుని సత్యసాయి శతనామ రథం చేశారు. అనంతరం రష్యా సంప్రదాయ రీతిలో సంగీత కచేరి నిర్వహించారు. మహాసమాధిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో 500 మంది రష్యా భక్తులు పాల్గొన్నారు.

# నీటికుంటలో పడి అన్నదమ్ముల మృతి

అన్నను కాపాడేందుకు వెళ్లి తమ్ముడు..

కళ్యాణదుర్గంలో విషాదం



నీటి కుంట

నరేంద్ర (ఫైల్) | చరణ్ (ఫైల్)

బ్రహ్మసముద్రం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నీటి కుంటలో పడి అన్నదమ్ములు మృతి చెందిన సంఘటన బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన తలారి వెంకటేశులు అనే వ్యక్తి పాలవెంకటాపురం గ్రామానికి రైతు అమర శేషు మామిడితోటను కౌలుకు తీసుకున్నాడు. ఆదివారం ఉదయం మామిడి తోటకు మందును పిచికారి చేసేందుకు కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన తలారి నరేంద్ర (35), తలారి చరణ్ (26) ఇద్దరు అన్నదమ్ములు కలిసి తోటలోకి వచ్చారు. కాసేపు పిచికారి చేసిన తర్వాత దాహం వేయడంతో నీళ్లు తాగేందుకు ఆ పొలంలో ఏర్పాటు చేసిన నీటి కుంట దగ్గరికి ఇద్దరూ కలిసి వెళ్లారు. మొదట అన్న తలారి నరేంద్ర వెళ్లాడు. నీళ్లు తాగేందుకు కుంటలోకి దిగాడు. ప్రమాదవశాత్తు కాలు జారి కుంటలో పడిపోయాడు. అన్నను కాపాడే ప్రయత్నంలో తమ్ముడు తలారి చరణ్ వెంటనే నీటిలోకి దిగాడు. ఇద్దరికి ఈత రాకపోవడంతో నీటిలోనే మునిగిపోయారు. అన్నను కాపాడే ప్రయత్నంలో తమ్ముడు కూడా మునిగిపోయాడు. ఇద్దరూ ఎంత సేపటికి రాకపోవడంతో తోటి కూలీలు గమనించి నీటికుంట దగ్గరికి వెళ్లారు. నీటికుంటలోకి వెళ్లి చూడగా.. అప్పటికే ఆ ఇద్దరు అన్నదమ్ములు మృతి చెంది నీటిలో తేలాడుతున్నారు. తోటి కూలీలు ఆ దృశ్యాన్ని చూసి విలపించారు. గ్రామస్థులకు సమాచారం అందించడంతో వచ్చి మృతదేహాలను బయటకు తీసారు. ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో కళ్యాణదుర్గం పట్టణం, పాలవెంకటాపురంలో విషాదం నెలకొంది. అన్నదమ్ములను కోల్పోయిన కుటుంబం తీరని దుఃఖంతో శోక సంద్రంలో మునిగిపోయింది. తలారి నరేంద్రకు ఇటీవల పెళ్లి అయింది. అతడి భార్య గర్భవతిగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రాక్టరు బోల్తా పడి యువకుడు..



యంజారప్ప (ఫైల్)

మడకశిర రూరల్/గుడిబండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోతులగుట్ట గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడి యంజారప్ప (31) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ లావణ్య తెలిపిన మేరకు.. గుడిబండ మండలం సీసీగిరి గ్రామానికి చెందిన బండిమనే తిమ్మప్ప కుమారుడు యంజారప్పకు కోతులగుట్ట గ్రామంలో వివాహమైంది. ఇతడు బెంగళూరులోని ఫార్మా కంపెనీలో మెడికల్ రెప్‌గా పనిచేస్తున్నాడు. భక్తరహళ్లి నరసంహాస్వామి బ్రహ్మోత్సవాలకు కోతులగుట్ట గ్రామానికి వచ్చాడు. స్వామికి మొక్కులు తీర్చుకున్నాడు. ఆదివారం పొలం పనుల కోసం బావ మల్లికార్జునగౌడ్‌తో కలిసి వెళ్లాడు. తిరిగి వస్తుండగా గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువ మలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. మల్లికార్జునగౌడ్ పక్కకు దూకడంతో గాయాలతో బయటపడ్డాడు. ట్రాక్టర్ నడుపుతున్న యంజారప్ప ట్రాక్టర్ రొటోవేటర్ కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. సీసీ గిరి గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. మృతుడికి భార్య గాయిత్రి, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఫోన్ మాట్లాడుతూ.. విద్యుత్ లైన్ తాకి..

# బీటెక్ విద్యార్థికి తీవ్రగాయాలు

ధర్మవరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మారుతీనగర్‌లో బీటెక్ విద్యార్థి రాజవంశీకృష్ణ ఆదివారం సాయంత్రం మిద్దెపైన ఫోన్ మాట్లాడుకుంటూ వెళ్లి విద్యుత్ లైన్ తాకాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. టూటౌన్ పోలీసులు వివరాలిలా ఉన్నాయి. మారుతీనగర్‌కు చెందిన వెంకటస్వామి కుమారుడు రాజవంశీకృష్ణ అనంతపురంలోని ప్రైవేటు కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. ఆదివారం మిద్దెపైన ఫోన్‌లో మాట్లాడుకుంటూ వెళ్లి.. పైన ఉన్న విద్యుత్ వైర్లను తగిలి, కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన రాజవంశీకృష్ణను కుటుంబసభ్యులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# దూసుకెళ్లిన జీపు.. 40 గొర్రెలు మృతి



గొర్రెల కళేబరాలు

బెళుగుప్ప, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): వ్యవసాయంలో నష్టపోయి ఐదు ఎకరాలు పొలం అమ్మి జీవాలతోనైనా గట్టెక్కుదామని జీవనం సాగిస్తున్న ఆ రైతన్నను విధి మరో రూపంలో కుంగదీసింది. మండలంలోని కాలువపల్లి వద్ద పెన్నా బ్రిడ్జిపై ఆదివారం తెల్లవారుజామున గొర్రెల మంద వెళుతుండగా.. కళ్యాణదుర్గం నుంచి అనంతపురం మార్కెట్‌కు ఆకుకూరలు తరలిస్తున్న తుఫాను జీప్ దూసుకెళ్లింది. ఆత్మకూరు మండలం యాలేరుకు చెందిన రైతు నాగేశ్వరరెడ్డి మండలంలోని కొనంపల్లికి మేత మేపడానికి 250 గొర్రెలతో వచ్చాడు. ఇక్కడి నుంచి స్వగ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. 40 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో 20 గొర్రెలు గాయాలపాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ శివ కేసు నమోదు చేశారు. తమకు న్యాయం చేయాలంటూ కాపరి రోడ్డుపై ధర్నా చేశారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. తనను ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల యజమాని నాగేశ్వరరెడ్డి కోరారు..

## సివిల్స్ ఉచిత శిక్షణ పరీక్షకు 55 మంది హాజరు

అనంతపురం విద్య, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): బీసీ స్టడీ సర్కిల్‌లో ఆదివారం సివిల్స్ ఉచిత శిక్షణకు నిర్వహించిన పోటీ పరీక్షకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 55 మంది హాజరయ్యారు. 59 మంది దరఖాస్తు చేసుకోగా.. నలుగురు గైర్హాజరయ్యారు. బీసీ సంక్షేమ శాఖ డీడీ కుష్బూకొఠారి, ఏబీసీ డబ్ల్యూఓ మస్తాన్ తదితరులు పరీక్షలను పర్యవేక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీడీ తెలిపారు.

# ముగిసిన ఎంపిక పోటీలు



వాలీబాల్ విజేత ఎస్‌ఎల్‌ఎన్ డిగ్రీ కళాశాల జట్టు

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళల వాలీబాల్, టేబుల్‌టెన్నిస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు ఆదివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఎస్కే యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ జెస్సీ, ఆర్గనైజింగ్ కమిటీ చైర్‌పర్సన్, ప్రిన్సిపాల్ పద్మశ్రీ పోటీలను ప్రారంభించారు. వాలీబాల్ విజేతగా అనంతపురం ఎస్ఎల్ఎన్ డిగ్రీ కాలేజీ జట్టు నిలవగా, మంగళకర డిగ్రీ కాలేజీ జట్టు రన్నరప్‌గా నిలిచింది. టేబుల్‌టెన్నిస్ విజేతగా కదిరి ఎస్‌టీఎస్ఎన్ డిగ్రీ కాలేజీ జట్టు, రన్నరప్‌గా ఆర్ట్స్ కాలేజీ జట్లు నిలిచాయి. అనంతరం విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీడీలు శ్రీరామ్, నాగేష్ పాల్గొన్నారు.

# తెగిన పీఏబీఆర్ కుడికాలువ


నీట మునిగిన పంట పొలాలు

కొట్టుకుపోయిన విద్యుత్ మోటార్లు

మిడ్ పెన్నార్ డ్యాంకు నీటి మళ్లింపు



చీనీ తోటలో ప్రవహిస్తున్న నీరు



తెగిన కుడికాలువ గట్టు

కూడేరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పీఏబీఆర్ డ్యాం కుడి కాలువ ఆదివారం అర్ధరాత్రి సమయంలో తెగిపోయింది. దీంతో నీరంతా పంట పొలాల్లోకి చేరడంతో భారీగా నష్టం వాటిల్లింది. కూడేరు మండలం జల్లిపల్లి సమీపంలోని 4.20 కిలో మీటర్ వద్ద గత ఏడాది దెబ్బతిన్న కాలువకు ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు. కాలువలో ఒక్కసారిగా నీరు పెద్ద ఎత్తున రావడంతో పూర్తిగా తెగిపోయింది. జల్లిపల్లి, ఉదిరిపికొండ, శివరాంపేట గ్రామాలకు చెందిన దాదాపు వంద ఎకరాలకు పైగా వరి, వేరుశనగ, కంది, చీనీ, మొక్కజొన్న పంటలు నీటి మునిగాయి. దీంతో లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా 790 క్యూసెక్కుల నీరు రావడంతో ఇసుక బస్తాలు ఏర్పాటు చేసిన ప్రదేశంలో కాలువ తెగిపోయి, నీరంతా పంటల పొలాల్లోకి చేరింది. చేతికొచ్చిన వరి పంట నీటి పాలు కావడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేశారు. పంటతోపాటు తోటల్లో ఉన్న విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు, డ్రిప్ పరికరాలు నీటిలో కొట్టుకుపోవడంతో భారీగా నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తమై డ్యాం సమీపంలోని 0.400 కిలో మీటర్ వద్దనున్న ఎస్కేప్ చానల్ ద్వారా నీటిని దిగువనున్న మిడ్ పెన్నార్ డ్యాంకు మళ్లించారు. ఎస్కేప్ చానల్ గేట్లను ఈఈ శశికళ, డీఈలు విశ్వనాథ్ రెడ్డి, కవిత, ఏఈలు సుబ్రహ్మణ్యం, ఓబులరెడ్డి సిబ్బంది కిందికి దించడానికి ఆపసోపాలు పడ్డారు. ఏఈఓలు దిలీఫ్, రాఘవేంద్ర మాట్లాడుతూ.. వంద ఎకరాలకు పైగా పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు.

### వారం రోజుల్లో కోత చేయాలి



రెండు ఎకరాల్లో వరి సాగు చేశా. వారం రోజుల్లో వరి కోత చేయాలి. అంతలోనే కుడికాలువ నీరు నిండా ముంచింది. చేతికొచ్చిన పంట నీటిపాలయింది. వరి పంట మొత్తం కొట్టుకుపోవడంతోపాటు ఎకరాలో సాగుచేసిన చీనీ చెట్లు నీటిలో మునిగిపోయాయి. వ్యవసాయ పరికరాలు కొట్టుకుపోవడంతో దాదాపు రూ.2 లక్షల వరకు నష్టం వచ్చింది. ప్రభుత్వమే ఆదుకోవాలి.

- వీరభద్ర, రైతు, ఉదిరిపికొండ

### కళ్లముందే నీటిపాలు



కుడికాలువ తెగి నీరంతా వరి, చీనీ పంటల్లోకి పెద్ద ఎత్తున చేరింది. మూడు రోజుల్లో వరి పంట కోత చేయాలి. అంతలోనే రెండున్నర ఎకరాల వరి పంట కళ్ల ముందే నీటి పాలయింది. వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నా. లక్షలు అప్పు చేసి వరి పంటతోపాటు చీనీ పంట సాగు చేస్తున్నా. కోత చేయాల్సిన పంటలు నీట మునగడంతో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.

- పోలా వెంకటేష్, రైతు, ఉదిరిపికొండ

## తుంగభద్ర ఎగువ కాలువకు గండి

నీటి మట్టం తగ్గించి యుద్ధప్రాతిపదికన పూడ్చివేత



గండి పడడంతో వాగులోకి పోతున్న నీరు

బొమ్మనహాళ్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బొమ్మనహాళ్ హెచ్చెల్సీ సెక్షన్ పరిధిలోని ఉంతకల్లు వద్ద ఎగువ కాలువకు ఆదివారం తెల్లవారుజామున గండి పడింది. 113/557 కిలో మీటర్ వద్ద కాలువ కుడి గట్టుకు గండి పడడంతో భారీగా నీరు వాగులోకి వెళ్లాయి. దీంతో ఉద్దేహాళ్ సమీపంలో ఉన్న ఆయకట్టులో సాగు చేసిన వరి పంట పొలంలోకి నీరు చేరడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గండి పడడంతో సుమారు 90 క్యూసెక్కుల నీరు బయటకు పోయాయి. ఉదయం 7 గంటలకు రైతులు గమనించి హెచ్చెల్సీ అధికారులకు సమాచారం అందించారు. కణేకల్లు సబ్‌డివిజన్ డీఈఈ దివాకర్‌రెడ్డి, సరిహద్దు డీఈఈ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏఈఈలు ఆల్తాఫ్, రంజిత్ గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. నీటి మట్టాన్ని సరిహద్దులో తగ్గించి గండి పూడ్చేందుకు చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు గండిని పూర్తిగా మూసివేశారు. సరిహద్దులో ఎక్కువ స్థాయిలో నీరు రావడంతో ప్రమాదం జరిగిందని డీఈఈ దివాకర్ రెడ్డి తెలిపారు. సాగునీటి సంఘం అధ్యక్షుడు రాజేష్, నటరాజ్, టీడీపీ నాయకులు సల్లాపురం బాబు, నవీన్, సంగప్ప ఉన్నారు.

### ప్రభుత్వ విప్ ఆరా

ఎగువ కాలువకు గండి పడిన విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చెల్సీ అధికారులతో మాట్లాడారు. పంటలకు ఎలాంటి నష్టం జరగకుండా గండి పూడ్చివేత పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. సరిహద్దులో ఎక్కువ స్థాయిలో నీరు ఇండెంట్ రావడంతోనే ఈ పరిస్థితి ఎదురైందని అధికారులు విప్ దృష్టికి తీసుకెళ్లారు.

### యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి కేశవ్



అనంతపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కూడేరు మండలం జల్లిపల్లి సమీపంలోని పీఏబీఆర్ కుడికాలువకు గండి పడిందన్న సమాచారం నేపథ్యంలో... రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తక్షణం స్పందించారు. ఆ మేరకు అధికారులను అప్రమత్తం చేశారు. మంత్రి ఆదేశాలతో యంత్రాంగం కదిలింది. గండిని పూడ్చేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. జల్లిపల్లి సమీపంలో పీఏబీఆర్ కుడికాలువకు ఆదివారం తెల్లవారుజామున గండిపడినట్లు గుర్తించారు. వెంటనే ఆ సమాచారం అందున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గండిని పూడ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గండి పడిన ప్రాంతం వద్ద ఇసుక బస్తాలు ఏర్పాటు చేసి నిలువరించే ప్రయత్నం చేయాలన్నారు. నీరు వృథాగా పోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాలు అందుకున్న అధికారులు నీరు వృథా కాకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. దీంతో ఆ ప్రాంత రైతులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## ముందే చెప్పిన ఆంధ్రజ్యోతి

కాలువ గట్లు దెబ్బతిన్నా పట్టించుకోని యంత్రాంగం



తెగిన ప్రదేశంలో వేసిన ఇసుక బస్తాలు (ఫైల్)



ఇది రైతేనా..?

పీఏబీఆర్ కుడికాలువపై నిర్లక్ష్యం

ధర చెప్పకపోతే ఒప్పుకోం

ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనం

కూడేరు(ఆంధ్రజ్యోతి): పీఏబీఆర్ డ్యాం కుడికాలువ గట్లు దెబ్బతిన్నాయని ఆంధ్రజ్యోతి దిన పత్రిక ముందే హెచ్చరించి నా.. ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోలేదు. పీఏబీఆర్ డ్యాం నుంచి 114 కిలో మీటర్ల దూరం ఉన్న కుడి కాలువ ద్వారా 48 చెరువులకు నీటిని సరఫరా చేస్తారు. డ్యాం నుంచి 25వ కిలో మీటర్ వరకు కాలువ దెబ్బతిని నీరంతా వృథాగా బయటకు వెళుతోంది. దీనిపై అక్టోబరు 7వ తేదీ ఆంధ్రజ్యోతిలో 'ఇది రైటేనా' అనే శీర్షికతో కథనం ప్రచురితమయింది. 25వ కిలోమీటర్ వరకు రూ. 8 లక్షలు మాత్రమే నిధులు మంజూరు చేసి చేతులు దులుపుకున్నారు. కాలువకు నీరు వదిలితే పెద్ద ఎత్తున వృథా అయ్యే ప్రదేశం ఉందని చె ప్పినా పట్టించుకోనే నాథునే కరువయ్యారు. డ్యాం సమీపంలోని 4. 5 కిలోమీటర్ మధ్యలో ఇసుక బస్తాలతో కాలువ గట్లకు ఏర్పాటు చే శారు. ఇదే అంశాన్ని ప్రస్తావించినా అధికారులు కళ్లు తెరవకపోవడంతో ఆదివారం అర్ధరాత్రి ఆ ప్రదేశంలోనే కాలువ తెగిపోయింది. దీంతో నీరంతా పంట పొలాల్లోకి చేరడంతో భారీగా నష్టం వాటిల్లింది. నీట మునిగిన పంటలను చూసిన అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నారు.

## హెచ్చెల్సీ రంధ్రం మూసివేత



రంధ్రాన్ని మూసివేస్తున్న హెచ్చెల్సీ అధికారులు

కణేకల్లు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళేకుర్తి వద్ద హెచ్చెల్సీ ప్రధాన కాలువపై పడ్డ రంధ్రాన్ని హెచ్చెల్సీ అధికారులు ఆదివారం పూడ్చివేశారు. హెచ్చెల్సీ అక్విడెక్ట్ నుంచి కళేకుర్తికు వెళ్లు దారిలో ఆదివారం ఉదయం రంధ్రం పడగా దాన్ని గుర్తించిన హెచ్చెల్సీ డీఈ దివాకర్‌రెడ్డి, ఏఈ నరేంద్రమారుతి, చెరువు సంఘం అధ్యక్షుడు బీటీ రమేష్ అప్రమత్తమై ఎక్స్‌కవేటర్ సాయంతో మట్టివేసి పూడ్చివేశారు. అలాగే 159 కి.మీ. వద్ద కోతకు గురైన హెచ్చెల్సీ కాలువకు ఇసుక బస్తాలు అడ్డువేశారు.

## ప్రొఫెసర్ దయానంద్‌కు పీఎం ప్రొఫెసర్‌షిప్



అనంతపురం ప్రెస్‌క్లబ్, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): ఎస్కేయూ విశ్వవిద్యాలయంలో మాలిక్యులర్ మైక్రోబయాలజీ ప్రయోగశాలను స్థాపించిన ప్రొఫెసర్ దయానంద్ సిద్దవటంకు ప్రధానమంత్రి ప్రొఫెసర్‌షిప్ వరించింది. త్వరలో యోగి వేమన యూనివర్సిటీలో నిర్వహించనున్న ప్రధానమంత్రి ప్రొఫెసర్‌షిప్‌కు ఆయన ఎంపికయ్యారు. ఆయన గతంలో ఎస్కేయూలో మాలిక్యులర్ మైక్రోబయాజీలో ఎన్నో పరిశోధనలు చేశారు. 2007లో హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో జంతు జీవశాస్త్ర విభాగం ఆఫ్‌లైన్ సైన్సెస్‌లో ప్రొఫెసర్‌గా చేరారు. బయోటెక్, ఫార్మాసూటికల్ కంపెనీలతో కలిసి పనిచేశారు. ఆయన పరిశోధనలకు నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్(బెంగళూరు), ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ(న్యూఢిల్లీ) ఫెలోషిప్‌లు దక్కాయి. ఆయన చేసిన పరిశోధనలకుగానూ ప్రధానమంత్రి ప్రొఫెసర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ప్రధానమంత్రి ప్రొఫెసర్‌షిప్‌లో నెలకు రూ.2.50 లక్షలు ఫెలోషిప్‌ను సంవత్సరానికి రూ. 24 లక్షలు పరిశోధన గ్రాంటు, ఓవర్‌హెడ్ భత్యం కింద మరో రూ. లక్ష ఐదు సంవత్సర కాలం వర్తించనుంది.

## టమోటా కిలో రూ.36



అనంతపురంరూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి టమోటా మార్కెట్లో ఆదివారం టమోటాలు కిలో గరిష్ఠంగా రూ.36తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.17తో, సరసరిగా రూ.24తో విక్రయాలు జరిగాయన్నారు. మార్కెట్‌కు 1350 టన్నుల టమోటాలు వచ్చినట్లు చెప్పారు.

# గిట్టుబాట..!

(5వ పేజీ తరువాయి)

రైతులు చెబుతున్నారు. క్వింటా ధర రూ.12 వేల నుంచి రూ.13వేలు పలుకుతోంది. పంట సాగుచేయాలంటే ఎకరాకు రూ.20వేలు పెట్టుబడి అవుతోంది.

### క్యారెట్ పంట... రైతుకు అండ

అప్పుల ఊబిలో కూరుకుపోయిన జిల్లా రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాన్ని ఇస్తోంది క్యారెట్ సాగు. ఎకరాలో విత్తనాలు, మందులు, సేద్యంపనులకు రూ.50 వేలు ఖర్చవుతోందని రైతులు పేర్కొంటున్నారు. ఎకరాకు 12 నుంచి 15 టన్నుల దిగుబడి వస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం టన్ను ధర రూ.30వేలు పలుకుతోంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే క్యారెట్ పంట ఎంతో చేయూతనిస్తోందని రైతులు పేర్కొంటున్నారు.

### తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం



తక్కువ పెట్టుబడితో 6 ఎకరాల్లో చియా సాగుచేశా. ఎకరాకి రూ.20వేలు ఖర్చు పెట్టా. ప్రస్తుతం క్వింటా రూ.12 వేల నుంచి రూ.13వేలు పలుకుతోంది. చియా సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చు. చియా సాగుపై చాలామంది రైతులు ఆసక్తి చూపుతున్నారు.

-రెడ్డిపల్లి రాజారెడ్డి, నారప్పగారిపల్లి

## మాండలికానికి గౌరవం తెచ్చిన సీతారాం

సాహితీవేత్త డాక్టర్ శాంతినారాయణ



మాట్లాడుతున్న శాంతినారాయణ

అనంతపురం టౌన్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాయలసీమ మాండలికానికి కవిత్వ గౌరవం తెచ్చిన మహనీయుడు కోగిర జై సీతారాం అని సాహితీవేత్త డాక్టర్ శాంతినారాయణ పేర్కొన్నారు. కోగిర జై సీతారాం శతజయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక ఎన్జీఓ హోంలో నిర్వహించిన సాహితీ సదస్సుకు శాంతినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాడుక భాషలో అందమైన పద్యాన్ని నిర్మించడమే కాకుండా, పద్యంలో వ్యంగ్యాన్ని చాలా సమర్థవంతంగా ప్రయోగించారని అన్నారు. దుర్భరమైన పేదరికం నుండి పుట్టుకొచ్చిన కవితా పుష్పం జై సీతారాం అని ప్రశంసించారు. కోగిర జైసీతారం బాలగేయాల కవిత్వంలో తెలుగు భాష విశిష్టత స్పష్టంగా తెలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు చంద్రశేఖరశాస్త్రి, ఏలూరు యంగన్న, అంకె శ్రీనివాస్, ప్రజ్ఞా సురేష్, కోగిర జయచంద్ర, అడవాల శేషగిరి నాయుడు, కొత్తపల్లి సురేష్, ఈశ్వర్‌రెడ్డి, టీవీ రెడ్డి, వంగళం కొండారెడ్డి, రాజశేఖర్, జయరాం, తరిమెల అమర్నాథరెడ్డి, చిన్నకోట్ల పెద్దిరెడ్డి, కోగిర జైసీతారం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అరటి రైతు ఆక్రందన..!

ధరలేక పంట దిగుబడిని పారేసిన వైనం



రాయలచెరువు వద్ద పారేసిన అరటి గెలలు

యాడికి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): అరటికి ధరలు లేకపోవడంతో పంట దిగుబడిని పారేస్తున్న వైనం యాడికి మండలంలో ఇంకా కొనసాగుతోంది. రూ.లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి ఏడాదిపాటు కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకున్న పంటను రోడ్డున పడేయాల్సి రావడంతో అరటి రైతుల ఆక్రందన వర్ణణాభరితం. అరటిపంట దిగుబడిని టన్ను రూ.6వేలకు కొనేలా చేస్తామని అధికారులు చెబుతున్న మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒకరో, ఇద్దరో రైతుల దిగుబడిని కొనేలా చేస్తే మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలో అరటి రెండవ, మూడవ పంట దిగుబడులను కొనేవారే లేరని రైతులు తెలిపారు. దీంతో పంట దిగుబడిని తొలగించి రోడ్డున పడేయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కిసాన్‌రైలు ద్వారా అరటిని ఢిల్లీకి ఎగుమతి చేశారని, ఈ ఏడాది అధికారులు పట్టించుకోలేదని తెలిపారు.

## రేపటి వరకు పది పరీక్ష ఫీజు గడువు

కొత్తచెరువు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు డిసెంబరు 9 వరకు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పరీక్షల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ లాజర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ.50తో ఈనెల 12 వరకు, రూ.200తో ఈనెల 15 వరకు, రూ.500తో ఈనెల 18 వరకు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు రూ.125 పరీక్షా ఫీజుకంటే ఎక్కువ వసూలుచేస్తే చర్యలు తప్పవని ఏడీ హెచ్చరించారు.

## డివిజన్ మీదుగా ప్రత్యేక రైలు

గుంతకల్లు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ నియంత్రణ కోసం గుంతకల్లు డివిజన్‌లోని గుత్తి స్టేషన్ మీదుగా చర్లపల్లి-యల్హంక సింగిల్ ట్రిప్ ప్రత్యేక రైలు నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. చర్లపల్లి-యల్హంక ప్రత్యేక రైలు (నం.07187) 8వ తేదీ సోమవారం రాత్రి 10 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11-45 గంటలకు యల్హంకకు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07188) 9వతేదీ మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు యల్హంకలో బయలుదేరి బుధవారం తెల్లవారుజాము 4.30కి చర్లపల్లికి చేరుకుంటుందన్నారు. ఈ రైలు హిందూపురం, శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్, కాచిగూడ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

## న్యూస్ బాక్స్

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బత్తలపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని కట్టకిందపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ శివయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో కొత్త 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో కావున సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

### కంటి వైద్య శిబిరానికి స్పందన

ధర్మవరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చింది. యువర్స్ ఫౌండేషన్, బెంగళూరు లయన్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించాయి. ఈ వైద్యశిబిరంలో 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 46 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికచేసినట్టు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శీలానాగేంద్ర, జయరాం తెలిపారు.

### అటవీ అధికారులకు జింక అప్పగింత

కొత్తచెరువు, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): జనావాసంలోకి వచ్చిన .జింకను ఆదివారం స్థానికులు, పోలీసులు, టీడీపీ నాయకులు అటవీ అధికారులకు అప్పగించారు. సమీప అటవీ ప్రాంతం నుంచి ఓ జింక కొత్తచెరువు గ్రామంలోకి రావడంతో వీధికుక్కలు వెంటపడ్డాయి. గమనించిన స్థానికులు కుక్కలను తరమికొట్టి ఆ జింకను అతికష్టం మీద రక్షించారు. దానిని వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శీన పోలీ సులకు అప్పగించారు. అనంతరం అటవీ అధికారులకు సమాచారం అందించడంతో వారు స్థానిక పోలీసు స్టేషన్‌కు వచ్చి ఆ జింకకు చికిత్సలు చేయించి వెంట తీసుకెళ్లారు.

### జలుము, జీలగ సాగు చేయండి: ఏఓ

తనకల్లు, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని రైతులందరూ తమ భూములు సారవంతం చేసుకోవడానికి జలుము, జీలగ, ఉలవ లాంటి పచ్చిరొట్ట ఎరువు తయారీకి ఉపయోగపడే పంటలను సాగుచేయాలని మండల వ్యవసాయాధికారి భారతి పేర్కొన్నారు. మండలపరిధిలోని మల్రెడ్డిపల్లిలో రైతు ఈశ్వరప్ప సా గుచేసిన జనుము, జీలగ పంటలను ఏఓ భారతి గ్రామానికి చెందిన పలువురు రైతులతో కలిసి ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ...వివిధ రకాల వాణిజ్య పంటలు సాగు చేయడం, ఆపంటలకు విచ్చలవిడిగా పురుగుమందులు, రసాయనిక ఎరువులు ఉపయోగించడం వల్ల భూములు నిస్సారంగా మారుతున్నాయని అన్నారు. ఇప్పటికే జనజాగృతి, వ్యవసాయ శాఖ మండలంలోని వివిధ గ్రామాల్లో పచ్చిరొట్ట ఎరువులకు ఉపయోగపడే పంటల సాగుకోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు.

### టీడీపీ మండల ప్రధాన కార్యదర్శిగా చంద్రమాణిక్యం


మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

బుక్కపట్నం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా సిద్దరాంపురానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు చంద్రమాణిక్యాన్ని నియమించారు. ఆయన తనకు అవకాశం ఇచ్చిన జిల్లా నాయకులకు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ మండల నాయకులతో కలిసి మాజీ మంత్రి పల్లెను సన్మానించారు. టీడీపీ నాయకులు వెంకటనారాయణ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎర్ర కేశప్ప, సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ బాలు, లావణ్య గౌడ్, జయరాం, గొర్ల కృష్ణ, అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ప్రకాష్


నియామక పత్రం అందుకుంటున్న సోమల ప్రకాష్

ముదిగుబ్బ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ముదిగుబ్బకు చెందిన సోమల ప్రకాష్ నాయుడును నియమించారు. ఈ విషయాన్ని ఆయన ఆదివారం తెలిపారు. పుట్టపర్తిలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ నుంచి నియామక పత్రం అందుకున్నట్లు తెలిపారు.

### ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చంటి



తనకల్లు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించినట్లు ఆదివారం ఉత్తర్వులు అందాయని మండలపరిధిలోని ముండ్లవారిపల్లికి చెందిన హసనా పురం చంటి తెలిపారు. తనపై నమ్మకంతో నియమించడానికి కృషి చేసిన బీజేపీ జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### టీడీపీ నాయకుడి విరాళం

ధర్మవరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని యోగా అసోసియేషన్ షెడ్ నిర్మాణానికి చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ రూ.25వేలు విరాళాన్ని ఆదివారం అందజేశారు. యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డికి సంధా రాఘవ, సంధా రవీంద్ర విరాళాన్ని అందజేశారు. యోగా అసోషియేషన్ సభ్యులు కరెంటు ఆది, కట్టా రవికుమార్, సాయి ప్రసాద్, ఈశ్వరయ్య, నాగరాజు, దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

### వాల్మీకి ఉద్యోగుల కమిటీ ఎంపిక


ఎంపికైన కమిటీ సభ్యులు

ధర్మవరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎన్జీఓహోంలో ఆదివారం నియోజకవర్గ పరిధిలోని వాల్మీకి ఉద్యోగుల నూతన కమిటీని ఆదివారం ఎంపిక చేశారు. రాష్ట్ర, జిల్లా నాయ కుల సమక్షంలో ఎంపికచేశారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా బి.నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా భాస్కర్, గౌరవాధ్యక్షుడిగా వెంకటశివను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ జరగాలని తీర్మానం చేసినట్టు నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈశ్వరయ్య, ముత్యాలప్ప, శివయ్య, సోమశేఖర్, జగదీశ్, జిల్లా అధ్యక్షుడు నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి రామకృష్ణ, గౌరవాధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు నాగప్ప, నాగరాజు, చెన్నుడు, వెంకటేశ్, మాధవరాజు, ప్రసాద్, వారదప్ప, బాలరాజు, కొండన్న, ఈశ్వరయ్య, ఓంప్రకాశ్, రామాంజినేయులు పాల్గొన్నారు.

# కాలువలనూ వదలడం లేదు..!

● భూమితోపాటు పక్కనున్న కాలువలను ఆక్రమిస్తున్న రియల్ వ్యాపారులు
● చెరువు మరువ నీరు వెళ్లే మార్గమేదీ?


కల్వర్టును మట్టితో మూసివేసిన దృశ్యం

పుట్టపర్తి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): కబ్జాదారులు, ప్రభుత్వ భూములేకాదు తుదకు వంకలు, వాగులను కూడా వదలడంలేదు. కాలువల పక్కన కొంత భూమి ఉంటే... ఆ భూమితో పాటు కాలువ ఉన్న భూమినే కబ్జాచేసి భవనాలు నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంలో కబ్జాదారుల కన్నుపడితే ఏదీ వదలరనే విమర్శలు వినవస్తున్నాయి. ఒకప్పుడు చెరువులు, కుంటలు పొంగిపొర్లినపప్పుడు ఆ నీరు


మూసుకుపోయిన కాలువ

వెళ్లేందుకు వంకలు, వాగులు ఉండేవి. రియల్ ఎస్టేట్ వ్యా పారులు తాముకొన్న భూములతో పాటు పక్కనున్న వంకలు, వాగు లను కూడా ఆక్రమిస్తుండడంతో వర్షపు నీరు ముందుకు సాగేందుకు కట్టడాలు అడ్డు వస్తున్నాయి. ఈ ఆక్రమణల గురించి అడిగేవారు లేక ఇష్టారాజ్యంగా కాలువలు సైతం మూసివేశారు.

**కుంట, చెరువు నీటికి దారేదీ..?**

జిల్లా కేంద్రం సమీపంలోని ఎనుములపల్లి చెరువు బస్సు డిపో వద్ద ఉన్న నార్నే కుంట నిండితే మరువ నీరు వెళ్లేందుకు గతంలో చిన్నపాటి కాలువలు, వంకలు ఉండేవి. అయితే ఎనుములపల్లి నుంచి పుట్టపర్తిలో చిత్రావతి బ్రిడ్జి వరకు గతంలో బైపాస్ రోడ్డు వేశారు. చెరువు నించి మరువనీరు పొంగిపొర్లే సమయంలో ఆ నీరు పారేం దుకు కోసం ఆ రోడ్డులో అప్పట్లో కల్వర్టులు వేశారు. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు కల్వర్టులకు అడ్డంగా గోడలు కట్టారు. కొన్ని చోట్ల కల్వర్టులను మట్టితో పూడ్చివేశారు. దీంతో మరువ నీరు వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. బస్సు డిపో వద్ద ఉన్న నార్నే కుంట మరువనీరు పారేందుకు ఉన్న కాలువను ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాచేసి భవనాలు నిర్మిస్తున్నారు. కాలువలు, నాళాలను యథేచ్ఛగా కబ్జాచేస్తున్నా అడిగేవారు లేరని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కబ్జాలపై విచారణ చేస్తాం**

చెరువులు, కుంటలు నిండినప్పుడు మరువనీరు వెళ్లేందుకు ఉన్న కాలువలను మూసివేయడానికి వీల్లేదు. జిల్లా కేంద్రం వద్ద ఏర్పడిన పరిస్థితిపై రెవెన్యూ అధికారులతో చర్చించి సర్వే చేయిస్తాం. కాలువలు, కల్వర్టులు మూసివేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి. -రాజు, ఇరిగేషన్ ఏఈ

### హాస్టల్‌ను పరిశీలించిన ఏఎంఓ


కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలిస్తున్న సమగ్రశిక్ష ఏఎంఓ మాలిక్

గాండ్లపెంట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి ): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని సర్వశిక్ష అభియాన్ ఏఎంఓ మాలిక్ ఆదివారం పరిశీలించారు. హాస్టల్‌లో విద్యార్థినులతో పనులు చేయిస్తుండటంతో వారి చదువులు అటకెక్కుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని కేజీబీవీలో విద్యార్థినులతో వంట పనులు చేయిస్తున్నారని, కూరగాయలు కోయడం, వాటర్ క్యాన్‌ను మోయించడం వంటి పలురకాల పనులు చేయిస్తున్నట్లు వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో ఇక్కడి విద్యార్థినుల చదువులు కుంటు పడతాయని తల్లిదండ్రులు నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సర్వశిక్ష ఏఎంఓ మాలిక్ ఆదివారం ట్రయల్ కేజీబీవీని తనిఖీ చేశారు. దీనిపై విద్యార్థులతో మాట్లాడి ఆరా తీశారు. తాము వంట పనుల్లో ఎక్కడా పాల్గొనలేదని ఈ సందర్భంగా విద్యార్థినులు ఆయనతో తెలిపారు. హాస్టల్ ప్రారంభమైనప్పుడు సిబ్బంది లేకపోవడం వల్ల అప్పుడు తాము పనులకు సాయం చేశామని, ఇప్పుడు ఎలాంటి పనులు చేయడంలేదని వారు తెలిపారు.

### భవిత కేంద్రానికి కుర్చీల వితరణ

నల్లమాడ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవర ణంలో ఉన్న భవిత (విభిన్న ప్రతిభావంతుల)కేంద్రాని పూర్వ విద్యార్థి ఆదివారం టేబుళ్లు, కుర్చీలు వితరణ చేశారు. ఇదే పాఠశాలలో గతంలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన నాగభూషణం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు విశ్వనాథ్ రూ.12వేల విలువ చేసే రెండు టేబుళ్లు, ఆరు కుర్చీలు అందించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ వేమనారాయణ, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 1992-93 పూర్వ విద్యార్థులు, అప్పట్లో పనిచేసిన ఉపాధ్యాయుడు నాగభూషణం కుమారుడు విశ్వనాథ్ టేబుళ్లు, కుర్చీలు అందించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థులు విశ్వనాథ్, ఫిరోజ్, దామోదర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరసింహులు, శ్రీదేవి, ఉత్తమ్మ, భవిత కేంద్రం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం

● బీజేపీ నాయకుడు హరీశ్‌బాబు

తాడిమర్రి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు కోరారు. ఆయన ఆదివారం తాడిమర్రిలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు దేవర రాము ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌బాబు మాట్లాడుతూ.... ఈ నెల 11న ధర్మవరంలోని కాలేజ్ సర్కిల్‌లో వాజ్‌పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు కొంకా నాగార్జున, వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### గుంతలు పూడ్చిన టీడీపీ నాయకులు

బుక్కపట్నం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): భారీ వాహనాల రాకపోకలతో మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గుంతలు ఏర్పడడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. దీంతో ఆదివారం టీడీపీ స్థానిక నాయకులు గుంతలను ఎర్రమట్టితో పూడ్చారు. ఈ సందర్భంగా నా యకులు మాట్లాడుతూ బైపాస్ రోడ్డుపై నిత్యం భారీ వాహనాలు వెళుతుండడంతో గుంతల పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో, ఆ గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశామన్నారు. త్వరలోనే మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారంతో గుంతలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. టౌన్ కన్వీనర్ ఎర్ర కేశప్ప, నాయకులు జంగం వెంకట్రాముడు, మంజు, సామకోటి రాజు, సుధీర్, అశోక్, లింగప్ప గారిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

### ఏర్పాట్ల పరిశీలన


ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేస్తున్నఎమ్మెల్యే కందికుంట

కదిరి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈనెల 27, 28 తేదీల్లో జరిగే ఇజ్‌తమా ఏర్పాట్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం పరిశీలించారు. ఉమ్మడి జిల్లాలకు సంబంధించి కదిరిలోని బైపాస్ రోడ్డులో ముస్లింలు ఇజ్‌తమా నిర్వహిస్తున్నారు. అందుకు కావలసిన మైదానం, ఏర్పాట్లును ముస్లిం మత పెద్దలతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా ఇజ్‌తమాకు కావలసిన ఏర్పాట్లు అన్ని చేస్తామన్నారు. ఇంకా అవసరమైతే తనను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, డీఎస్పీ శివనారాయణ స్వామి, సీఐలు నారాయణరెడ్డి, నీరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ


విద్యార్థులకు సైకిళ్లను అందజేస్తున్న సత్యసాయి భక్తులు


కొత్తచెరువు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా పేద విద్యార్థులకు రూ.4లక్షలు విలువ చేసే సైకిళ్లను, దివ్యాం గులకు వీల్ చైర్లను, మహిళలకు కుట్టుమిష న్లు లండన్‌కు చెందిన సత్యసాయి బాబాభక్తులు చంద్రసోదా, అనిల్‌సోదా, యాస్, గంట్రా సమకూర్చారు. వాటిని ఆదివారం స్థానిక ఆర్టీటీ కార్యాలయంలో సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో పంపిణీచేశారు. అదేవిధంగా మహిళలకు గృహోపకరణాలకు ఉపయోగపడే వంట సామగ్రిని అందజేశారు. విద్యార్థులకు ఆటవస్తువులు, దుస్తులు, క్రీడాసామగ్రి, పుట్టపర్తి మండల పరిధిలోని ఎనుములపల్లి ఉన్నతపాఠశాలకు 30 కుర్చీలను అందజేశారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సేవాదళ్‌సభ్యులు ఈశ్వరప్ప, సాయిరామిరెడ్డి, ఆదినారాయణ, కేశవరెడ్డి, నాగభూషణ, విద్యార్థులు పాల్గొన్నారు.

### రోడ్డుపై నీటి నిల్వ


రోడ్డుపైన నిల్వ ఉన్న వర్షపు నీరు

ఓబుళదేవరచెరువు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షానికి మండలంలోని కొండకమర్ల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఎదురుగా ప్రధాన రహదారిపై నీరు అలాగే ఉండి పోవడంతో మడుగును తలపిస్తోంది. రోడ్డుపై నీటి నిలువ వల్ల వాహనదారులు, పాదచారులు, స్థానిక నివాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొద్దిపాటి వర్షం వస్తే చాలు... నీరు రోడ్డుపై నిలువ ఉండి మడుగును తలపిస్తుందని స్థానికులు వాపోతున్నారు. నీటి నిల్వలో దోమలు పెరిగి రోగాలు రాకముందే అసౌకర్యంగా ఉన్న నీటిని తొలగించి, రహదారికి మరమ్మతులు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## సమాచార బోర్డులో మారని పేర్లు



ఉద్యోగ విరమణ చేసిన వారి పేర్లు ఉన్న బోర్డు

తనకల్లు, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని కోటపల్లి గ్రామ సచివాలయం వద్ద సమాచార హక్కు చట్టం బోర్డును అధికారులు ఏర్పాటు చేశారు. అందులో ఏడాది క్రితం ఉద్యోగ విరమణ పొందిన అధికారుల పేర్లు, బదిలీ అయిన అధికారుల పేర్లే ఇప్పటికీ కనిపిస్తున్నాయి. ఏడాది కాలంగా పేర్లను మార్చకపోవడాన్ని చూసి పలువురు ఆశ్చర్యం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమాచార అధికారిగా ఉద్యోగ విరమణ పొందిన ఈఓఆర్డీ ఆనందయ్య పేరు, అప్పిలేట్ అధికారిగా ఉద్యోగ విరమణ పొందిన ఎంపీడీఓ నరసింహుల పేర్లు, సహాయ సమాచార అధికారిగా బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్ పేరునూ ఆ బోర్డు మీద అలాగే ఉన్నాయి. మన అధికారులకు సమాచార హక్కు చట్టం పట్ల ఎంత అలసత్వం ఉందో దీని ద్వారానే అర్థమవుతోంది. వారు ఉద్యోగ విరమణ చేసి యేడాది అవుతున్నా, ఇంకా ఆ అధికారుల పేర్లే సమాచార హక్కు బోర్డుపై ఉండడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. కనీసం సచివాలయం తనిఖీలకు వెళ్తే మండలస్థాయి అధికారులు కూడా సమాచార హక్కు చట్టం బోర్డుపై ఇంత నిర్లక్ష్యంగా ఉండడం ఎంతవరకు సబబని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమాచార హక్కు బోర్డులో ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లు చేర్చాలని ప్రజలు కోరుతున్నారు.

### వైభవంగా అయ్యప్ప గ్రామోత్సవం


అయ్యప్పస్వామిని ఊరేగిస్తున్న భక్తులు

ధర్మవరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కేశవనగర్‌లో వెలసిన అయ్యప్పస్వామి ఆలయ గురుస్వామి, అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో ఆదివారం స్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో మూల విరాట్‌కు అభిషేకాలు చేశారు. అనంతరం అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి, పల్లకిలో ఉంచి పురవీధులగుండా ఊరేగించారు. గ్రామోత్సవం సందర్భంగా అయ్యప్ప భజనలు, పాటలతో పట్టణం మార్మోగింది. కేరళవా యిద్యాలతో భజనలు చేశారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యే కంగా పూజలు చేయించారు.


ఆలయంలో పూజలు చేయిస్తున్న చిలకం మధు

### దివ్యాంగుల హర్షం


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

బత్తలపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో టీడీపీ నాయకులు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు దివ్యాంగులు మండలకేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, దివ్యాంగులు శివయ్య, రామాంజినేయులు, రామాంజి, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### పంట పొలాలకు నీటి విడుదల


నీటిని వదులుతున్న చెరువు సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్లు, రైతులు

కొత్తచెరువు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక బుక్కపట్నం చెరువు నిండి మరువపారుతోంది. దీంతో చెరువు సంఘం అధ్యక్షుడు పీవీ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం చెరువుకు ఉన్న తూముల గేట్లను ఎత్తి ఆయకట్టు భూములకు పంటల సాగు కోసం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా కాలువ ద్వారా చె రువును నింపిందన్నారు. దీంతో చెరువు నిండి మరువ పారుతోందని, ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు చెరువు నుంచి పంట సాగుకు నీటిని విడుదల చేశామని తెలిపారు. కార్యక్రమంలో చెరువు సంఘం డైరెక్టర్ పెరుమాళ్లగారి మధు, కురుబసంఘం రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసులు, రైతులు మధు, బాబు, నీరుగట్టి నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

### 'మాదిగల అభ్యున్నతికి కృషి చేద్దాం'

కదిరి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): మాదిగల అభ్యున్నతి కోసం ప్రతి మాదిగ ఉద్యోగి బాధ్యతగా కృషి చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు చిలుమూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్జీఓ అతిథి గృహంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు చిలుమూరి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదిగ ఉద్యోగులు ఆనంద్, నాగేంద్రనాథ్, శ్రీనివాసులు, పెద్దన్న, చిన్నప్పయ్య, నాగప్ప, రామకృష్ణ, పుల్లన్న, ఓబులేసు, ఆదినారాయణ, నాగభూషణం, బురుజు అంజినేయులు, శివనాథ్, శ్రీనాథ్, బాలాజీ, రామచంద్ర, వేమనారాయణ, సూరి, విద్యార్థినాయకులు రాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### పేకాట ఆడుతున్న 11 మంది అరెస్ట్

గాండ్లపెంట, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పేకాట స్థావరంపై దాడులు చేసినట్లు ఎస్ఐ క్రాంతి ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని సాదులవాండ్లపల్లి బోగాదమ్మ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పేకాట ఆడుతున్న 12మందిలో ఒకరు పరారవ్వగా, మిగిలిని 11మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపార. వారి నుంచి రూ. 8400 నగదు, 12 ద్విచక్రవాహనాలను, 12 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### క్రికెట్ మ్యాచ్‌లో కోచింగ్ క్యాంప్ జట్టు విజయం


గెలుపొందిన కోచింగ్ క్యాంప్ జట్టు

కదిరి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్‌టీఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన టి-20 క్రికెట్ పోటీలలో టీచర్స్ క్లబ్ జట్టుపై కోచింగ్ క్యాంప్ జట్టు విజయం సాధించింది. మొదటగా బ్యాటింగ్ చేసిన కోచింగ్ క్యాంప్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 139 పరుగులు చేసింది. రామ్ ప్రణయ్ 52, సాదిక్ 38, సంతోష్ 25 పరుగులు చేశారు. శ్రీనివాసులు 2, యోగి, అనిల్ చెరో వికెట్ తీశారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన టీచర్స్ క్లబ్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేశారు. చివరి 6 బంతులకు 7 పరుగులు చేయాల్సిన సమయంలో సారథి తరుణ్ అద్భుతమైన బౌలింగ్ వేసి 4 పరుగులే ఇచ్చారు. శబరీష్ 47, శ్రీనివాసులు 32 పరుగులు చేశారు. మ్యాచ్ అనంతరం క్రీడాకారులు నందకిశోర్, సాదిక్‌లకు కదిరి మండల క్రికెట్ సంఘం అందించిన షూస్‌ను సీనియర్ క్రీడాకారులు, ఉపాధ్యాయులు అజమ్, గంగాధర్ అందజేశారు. అనంతరం అండర్-12 పిల్లలకు మ్యాచ్ నిర్వహించినట్లు క్రికెట్ కోచ్ నజీర్ తెలిపారు. కార్యక్రమంలో క్రికెట్ సంఘం కోశాధికారి ముబారక్, నాగరాజు, ఎన్‌పికుంట మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నృసింహుడికి జ్యోతుల ఉత్సవం



మడకశిర రూరల్, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీనరసంహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జ్యోతుల ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణచేసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తరహళ్లి నరసంహస్వామి, జల్లేడగుంట ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఈఓ నరసింహరాజు, ఆలయ కమిటీ చైర్మన్ నర్సేగౌడ్ పాల్గొన్నారు. కాగా స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం చక్రస్నానం, వసంతోత్సవంతో ముగియనున్నాయి. నరసంహస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల హుండీల లెక్కింపు సోమవారం, మంగళవారం వారాల్లో నిర్వహిస్తున్నట్లు ఈఓ తెలిపారు.

## సిద్ధేశ్వరుడికి ప్రత్యేక పూజలు



అమరాపురం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన హెంజేరు సిద్ధేశ్వరస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ తెలిపారు. సుప్రభాతసేవతో మొదలై కుంకుమార్చన, రుద్రాభిషేకం, తైలాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. సిద్ధేశ్వరస్వామికి, దొడ్డేశ్వరస్వామికి, మల్లేశ్వర స్వామికి, విరూపాక్షి స్వామిని ప్రత్యేకంగా వెండి కవచం తొడిగి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ప్రసాదం వినియోగం అనంతరం అన్నదానం చేశారు.

## శివుడికి ఆరుద్ర నక్షత్ర పూజలు



రొళ్ల, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రొళ్ల కొండ వద్ద వెలసిన శివాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీఉమామహేశ్వరస్వామికి బ్రాహ్మీ ముహూర్తంలో సుప్రభాతసేవ, లఘున్యాసపారాయణ, శ్రీరుద్రపూజలు నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకంచేసి శేషపూజ చేశారు. మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. భక్తులు పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

## అయ్యప్ప ఆలయంలో అఖండ భజన

హిందూపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అఖండ భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పడిపూజ నిర్వహించారు. మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, గురుస్వామి రవితాగూర్, వెంకటేశ్, జయప్ప, తిరుమలేష్, శ్రీరాములు, శ్రీకాంత్, కొండయ్య, సంజీవ, పుల్లారెడ్డి, సంతేబిదునూరు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



● పట్టణంలోని శ్రీకంఠపురంలోని లేపాక్షి రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆదివారం రాత్రి అయ్యప్ప విగ్రహానికి బెంగళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పూలతో అలంకరించి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. హాజరైన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## సత్యసాయి నగర సంకీర్తన



సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఊరేగిస్తున్న భక్తులు

పరిగి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా జయంతి సందర్భంగా భక్తులు ఆదివారం నగర సంకీర్తన చేపట్టారు. బాబా చిత్రపటాన్ని ఊరేగిస్తూ భక్తిగీతాలు ఆలపించారు. కార్యక్రమంలో నర్సియప్ప, శివశంకర్, రాజు, ముత్యాలు, మహిళలు పాల్గొన్నారు.

## ఐముక్తేశ్వరుడికి అన్నాభిషేకం



స్వామి వారికి పూజలు చేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఐముక్తేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మార్గశిరమాసం, ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు మూర్తి, కన్నాస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామివారికి ప్రత్యేకంగా అన్నాభిషేకం నిర్వహించారు. ఈ పూజల్లో మంత్రి సవిత, నాయకులు మాధవనాయుడు, శ్రీరాములుయాదవ్, సుబ్రహ్మణ్యం, బాబుల్‌రెడ్డి, పులగూర్ల శ్రీనివాసులు, ప్రభంజన్‌కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# వీధికుక్కల కోసం షెల్టర్‌జోన్

### కుక్కల సంఖ్య పెరగకుండా ప్రత్యేక చర్యలు
### అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో కదలిక

హిందూపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. వీధికుక్కల సంఖ్య పెరగకుండా పటిష్ఠ చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలతో మున్సిపల్ అధికారుల్లో కదలిక వచ్చింది. హిందూపురంలో ప్రమాదకర కుక్కలను బంధించి వాటిని షెల్టర్‌జోన్ ఏర్పాటుచేసి అక్కడే ఉంచి ఆహారాన్ని అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇటీవలకాలంలో వీధికుక్కలబారిన పడి పలువురు మృత్యువాత, వందలాది మంది గాయాలపాలవుతున్నారు. అంతేకాక కొన్ని ప్రమాదకర కుక్కలు వాహనాల్లో వెళ్లే సమయంలో వెంటబడి కరుస్తున్నాయి. ఇలాంటివాటిని గుర్తించే పనిలో మున్సిపల్ అధికారులున్నారు. హిందూపురంలో అధికారుల లెక్కల ప్రకారం 2200 వీధికుక్కలు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఎక్కువశాతం కుక్కలకు ఆపరేషన్ చేశారు. వెంటబడి కరిచే కుక్కలను బంధించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



ఆపరేషన్ చేయించడానికి వీధికుక్కలను పట్టుకుంటున్న మున్సిపల్ సిబ్బంది (ఫైల్)

#### సంఖ్య పెరగకుండా..

హిందూపురంలో అధికారుల లెక్కల ప్రకారం 2, 200 వీధి కుక్కలు ఉన్నట్లు చెబుతున్నా ఈ సంఖ్య రెండింతలు అధికంగా ఉంటుందని అంచనా. ఎందుకంటే కొన్ని ప్రాంతాల్లో వందల సంఖ్యలో ఉన్నాయి. అలాంటిది హిందూపురం మొత్తంగా 2,200కుక్కలు మాత్రమేనని అధికారుల లెక్కలుచెబుతుండగా 4వేల నుంచి 5వేల దాకా ఉండవచ్చని అంచనా. వీటి సంఖ్యమరింత పెరగకుండా ఉండేందుకు వీధి కుక్కలను బంధించి వాహనంలో పెనుకొండకు తీసుకెళ్లి ఆపరేషన్ అనంతరం వదిలేస్తున్నారు.

#### షెల్టర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం

ఇప్పటి వరకు హిందూపురంలో వీధికుక్కలు పట్టుబడితే వాటిని ఉంచడానికి ఎలాంటి సౌకర్యాలులేవు. వీటికితోడు ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు కూడా లేవు. హిందూపురంలో పాఠశాలల వద్ద, చికెన్ సెంటర్లవద్ద, ప్రధాన కూడళ్లలో, మరికొన్నిచోట్ల మనుషుల వెంటబడి కరిచే కుక్కలను గుర్తించారు. వీటి సంఖ్య 150దాకా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. వీటిని బంధించి పరిగి రోడ్డులో ఉన్న పాత చెత్తడంపింగ్‌యార్డ్ వద్ద షెల్టర్ ఏర్పాటుచేసి అక్కడ బోన్‌లలో ఉంచేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. దీనికి సుమారు రూ.25లక్షలు ఖర్చవుతుందని కౌన్సిల్ తీర్మానానికి పంపనున్నట్లు తెలిపారు. అయితే ఏర్పాటుచేసిన షెడ్డు కనీసం 500కుక్కలకు సరిపడేలా ఉంటేనే లేదా వంద కుక్కల్లోపు షెడ్డులో వేసినా ప్రయోజనం ఉండదు.

#### న్యాయస్థానం ఆదేశాలతో..

దేశంలో వీధికుక్కల బారినపడి వందలాది మంది మృత్యువాత పడుతున్నారు. మరికొంతమందికి ర్యాబిస్ వ్యాధి ఉన్న కుక్కలు కరవడంతో మతిస్థిమితం లేకుండా చనిపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పునిచ్చింది. వీధి కుక్కలు ఎక్కడా కనబడకూడదని ఆదేశాలు ఇచ్చిం ది. దీంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వీధి కుక్కలను ని యంత్రించేందుకు చర్యలుచేపడుతున్నారు. ఒకేసారి ఇన్ని కుక్కలను బంధిస్తే వాటిని వ్యాధులను గుర్తించి ఒకవేళ ర్యా బిస్ వ్యాధి, సంక్రమించే వ్యాధులుంటే ప్రత్యేక బోనులో ఏర్పాటు చే యా లి. పట్టుకున్న ప్రతి కుక్కకు ర్యాబిస్ వ్యాధి నివారణ టీకాలు వే యాల్సి ఉంటుంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

#### షెడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం

హిందూపురంలో వీధి కుక్కలను గుర్తించాం. అందులో ప్రమాదకర కుక్కలను కూడా గమనించాం. వీటిని పట్టుకుని ప్రత్యేక షెడ్డు ఏర్పాటుచేసి అక్కడే ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కౌన్సిల్ తీర్మానానికి కూడా పంపుతున్నాం.

\- మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్

## సమస్యల పరిష్కారానికి కృషి

### జనసేన మండల కన్వీనర్ సురేష్



మాట్లాడుతున్న సురేష్

పరిగి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జనసేన మండల కన్వీనర్ సురేష్ పేర్కొన్నారు. జనసేన పార్టీ మండల నాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం కన్వీనర్ సురేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్యవైశ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి జనసైనికుడు కృషిచేయాలన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ మద్దతుదారులను గెలిపించుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు కమిటీలు ఏర్పాటుచేసి ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ అశ్వర్థనారాయణ, అమర్నాథ్, రవితేజ, రంగప్ప, నవీన్, బాలచంద్ర, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌కు కొత్త హంగులు



రంగులు వేస్తున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కొత్త హంగులతో సిద్ధమవుతోంది. మూతపడిన బస్టాండు మంత్రి సవిత చొరవతో కొత్త హంగులతో రూపుదిద్దుకుంటోంది. గోరంట్లలో ప్రధాన రహదారికి దూరంగా బస్టాండ్ ఉండటంతో ప్రజాదరణకు నోచుకోలేదు. దీంతో మూతపడింది. నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను అన్ని హంగులతో ప్రజలకు వినియోగం అయ్యేలా చూడాలని మంత్రిసవిత అధికారులను, నాయకులను ఆదేశించారు. దీంతో వారు చర్యలు చేపట్టారు. స్థానిక టీడీపీ నాయకులు కన్వీనర్ బాలక్రిష్ణచౌదరి. సోముశేఖర్, నాగేనాయక్, నిమ్మల శ్రీధర్, నాగరాజు, గిరిధర్‌గౌడ్, రవినాయక్, నబీరసూల్, మల్లికార్జున, మహేంద్ర పనులను పర్యవేక్షించారు.

## ప్రజాదర్బార్ వాయిదా

గోరంట్ల, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయం వద్ద సోమవారం జరగాల్సిన ప్రజాదర్బార్ వాయిదా పడినట్లు టీడీపీ కన్వీనర్ బాలక్రిష్ణచౌదరి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజాదర్బార్ కోసం ఎంపీడీఓ కమలాబాయి ఆధ్వర్యంలో సిబ్బంది, టీడీపీ నాయకులు ఏర్పాట్లు చేశారు. మంత్రి సవిత అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోతుండడంతో కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. తదుపరి సమావేశం ఎప్పుడు జరిగేది ముందుగా ప్రకటిస్తామన్నారు.

## ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా గోపీనాథ్

పెనుకొండ రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా తనను ఎంపిక చేసినట్లు డాక్టర్ గోపీనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ గుర్తించి తనను ఎంపిక చేయడం జరిగిందని, తన ఎంపికకు సహకరించిన కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

మడకశిర రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండమల కేజీబీవీని ఆదివారం రాత్రి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు పెట్టుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.

## 13న జిల్లాస్థాయి మెగా వాలీబాల్ టోర్నీ

అగళి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో డిసెంబరు 13, 14 తేదీల్లో వాలీబాల్ టోర్నీ నిర్వహించనున్నట్లు క్రీడాకారులు కక్రియన్న, యశ్వంత్, మంజునాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతిగా రూ.33,333, రెండో బహుమతి 22,222, మూడో బహుమతి 11,111, నాలుగో బహుమతి 5,555 ఇవ్వడం జరుగుతుందన్నారు. మరింత సమాచారం కోసం 8688559036, 7799664868ను సంప్రదించాలన్నారు.

## అంబేడ్కర్‌కు నివాళి

పెనుకొండ, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): స్థానిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామక్రిష్ణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆదివారం ముంబైలోని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేడ్కర్ సమాధి చైత్య భూమిని దర్శించి నివాళులు అర్పించారు. బడుగు బలహీనవర్గాలకోసం అలుపెరుగని పోరాటం చేస్తూ రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించిన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నర్సింహ, ఈశ్వర్, హనుమంతు, కదిరప్ప, సురేష్, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు ఘననివాళి



నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

పెనుకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మాజీ సర్పంచ్ జయలక్ష్మమ్మ మృతికి పలువురు ఘననివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం జయలక్ష్మమ్మ ఇంటికి టీడీపీ నాయకులు వచ్చి ఆమె భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కన్వీనర్ శ్రీరాములు యాదవ్, మిలటరీ నారాయణప్ప, పులగూర్ల శ్రీనివాసులు, బోయ నంజుండ, ప్రభంజన్‌కుమార్, చంద్రాయుడు, సోము, మంజునాథ్, తదితరులు నివాళులు అర్పించారు.

## భోగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పామిడి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక భోగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి వేకువజామునే అర్చకులు రుద్రాభిషేకం, అన్నాభిషేకం చేశారు. ఈ పూజలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

## హంద్రీనీవా కాలువ నీటికి హారతి

గుడిబండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న కృష్ణాజలాలు గుడిబండ మండలానికి చేరడంతో రైతులు, టీడీపీ నాయకులు జలహారతి ఇచ్చి పూజలు చేశారు. ఆదివారం గుడి బండ మండలం సింగేపల్లి గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువలో అమరాపురం చెరువుకు వెళ్తున్న కృష్ణమ్మ నీటికి జలహారతి ఇచ్చారు. కృష్ణ జలాలను తీసుకొచ్చిన ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తిలకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్‌విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, క్లస్టర్ ఇన్‌చార్జి చిత్రశేఖర్ యాదవ్, బీసీసెల్ నాయకుడు జయరామప్ప, రైతులు పాల్గొన్నారు.



హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, టీడీపీ నాయకులు

## చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

గోరంట్ల, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బస్టాండ్ కూడలిలో దివ్యాంగుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ 7 వరాలు ప్రకటించిన నేపథ్యంలో వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కన్వీనర్ బాలక్రిష్ణచౌదరి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణీ, మాజీ సర్పంచ్ రవీంద్రనాయక్, వృషభదేవుడు, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాస జయంతి



జ్యోతులతో మహిళలు, టీడీపీ నాయకులు

హిందూపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని సడ్లపల్లిలో కనకదాస జయంతి వైభవంగా జరిగింది. ఆదివారం సడ్లపల్లిలో కురుబ కులానికిచెందిన మహిళలు జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లి కనకదాస విగ్రహానికి సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ బాలాజీ, ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు రామాంజి, కౌన్సిలర్ సునీత, మాజీ కౌన్సిలర్లు నారాయణప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

● **పరిగి:** మండల పరిధిలోని తిరుమల దేవరపల్లిలో ఆదివారం ఘనంగా భక్తకనకదాస జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు జ్యోతులు మోస్తూ మొక్కులు తీర్చుకున్నారు. కురుబ సంఘం ఆధ్వర్యంలో కనకదాస చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పురుషోత్తం, సర్పంచ్ బాలు, చెన్నకేశవ, శివ తదితరులు పాల్గొన్నారు.

● **రొద్దం:** మండల పరిధిలోని గోనిమేకలపల్లిలో భక్త కనకదాస జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాస చిత్రపటాన్ని ఊరేగించారు. మహిళలు కళశాలతో ఊరేగింపుగా వెళ్లారు. గొరవయ్యల నృత్యం ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కురుబలు అశ్వర్థ, రవి, రామాంజి, పోతులయ్య, చిన్నమైలారప్ప, జబ్బల మైలారప్ప, అంజినప్ప, మనోహర్, టీడీపీ నాయకులు ఇమాం సాబ్, పోతన్న, మహిళలు పాల్గొన్నారు.

## పేదలకు వరం.. సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే పీఏ వీరయ్య



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పీఏ వీరయ్య

హిందూపురం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే పీఏ వీరయ్య అన్నారు. నియోజకవర్గంలోని 65 మందికి సీఎం సహాయనిధి రూ.33 లక్షల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించినవారికి మరికొంతమంది పేదలు, వివిధ అనారోగ్యం, ప్రమాదాల్లో గాయపడి ఆర్థికంగా చితికిపోయిన వారికి ఇలాంటి వారికి సీఎం సహాయనిధి కొండంత బలంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు వెంకటేశ్, హెచ్‌ఎన్ రాము, శ్రీనివాసులు, అభిలాష్, టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

● రాగాలతో రోగాలు నయం చేసుకోవచ్చని ఎమ్మెల్యే పీఏ వీరయ్య, ఎంఈఓ గంగప్ప అన్నారు. ఆదివారం ఎంఈఓ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, సంగీత విభావరి జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన వివిధ ప్రాంతాల కవులు వారి కవితను వినిపించారు. సంగీత విభావరిలో కళాకారులు నాట్యాలు, పాటలతో అలరించారు. కార్యక్రమంలో కనగానపల్లి ఎంఈఓ శ్రీదేవి, మలుగూరు పాఠశాల హెచ్‌ఎం పద్మావతి, వివిధ ప్రాంతాలకు చెందిన కవులు హాజరయ్యారు.

## మహిళా సంఘం కమిటీ ఎంపిక



నూతన కమిటీ

గోరంట్ల, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): మండల మహిళా సంఘం కమిటీని ఆదివారం ఎంపిక చేశారు. సీపీఐ జిల్లా నాయకులు జయలక్ష్మమ్మ, డివిజన్ కార్యదర్శి శ్రీరాముల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. అధ్యక్షురాలిగా సుకన్య, సహాయ కార్యదర్శులుగా మంజుల, సువర్ణమ్మ, 9 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వెంకటేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'క్రీడలతో మానసికోల్లాసం'

హిందూపురం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): యువతకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని చౌళూరుకు చెందిన ప్రసన్న, మహేష్‌లు పేర్కొన్నారు. పాఠశాల ఆవరణంలో ఆదివారం వాలీబాల్ టోర్నీని వారు నిర్వహించారు. గెలుపొందిన వారికి రూ.6666, రెండో బహుమతి 4444, మూడో బహుమతి 2222 అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇటువంటి క్రీడలు దోహదపడతాయన్నారు.



టోర్నీలో పాల్గొన్న క్రీడాకారులు